నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
మంగళవారం 25 ఫిబ్రవరి 2025 పేజీలు 8
గుంటూరు పల్నాడు

# ఏకాగ్రతగా ఎమ్మెల్సీ ఓట్లను లెక్కించాలి






- కౌంటింగ్ అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి
- 483 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు
- 28 కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు
- మూడు షిప్టుల్లో టోటల్ లెక్కింపు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఉమ్మడి కృష్ణా - గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల ఓట్లు ఏకగ్రతతో సమర్ధవంతంగా, ఖచ్చితంగా, సత్వరమే లెక్కింపు చేయాలని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ కౌంటింగ్ విధులు కేటాయించిన ఉద్యోగులు, పర్యవేక్షణ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ హాలులో రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజు లతో కలసి శాసన మండలి కౌంటింగ్ కేంద్రంలో విధులు కేటాయించిన ఓట్లు లెక్కింపు సిబ్బంది, టేబుల్ సూపర్వైజర్లు, రో ఇన్చార్జ్ లు, పర్యవేక్షణ అధికారులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ శాసన మండలి ఎన్నికలు బ్యాలెట్ పేపరు, మొదటి ప్రాధాన్యత ఓటు నమోదు విధానం ద్వారా జరుగుతున్న నేపథ్యంలో ఓట్లు లెక్కింపు చాలా జాగ్రత్తగా చేపట్టాలన్నారు. అదే విధంగా శాసన మండలి ఎన్నికల్లో అభ్యర్ధి విజయం సాధించాలంటే పోలైన ఓట్లలో 50 శాతం కంటే ఒక్క ఓటు అధికంగా రావాల్సి ఉంధన్నారు. దీనికి కోసం మొదటి ప్రాధాన్యత ఓట్లు లెక్కింపు సమయానికి నిర్దేశిత ఆధిక్యం రాకపోతే, పోటీలో ఉన్న అతి తక్కువ మెజార్టీ వచ్చిన అభ్యర్డుల ఓట్లలో తదుపరి ప్రాధాన్యత ఓట్లను ఇతర అభ్యర్ధులకు కేటాయిస్తూ కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించాల్సి ఉంటుందన్నారు. శాసన మండలి ఎన్నికలు 483 పోలింగ్ బూత్ లలో నిర్వహిస్తున్నందున ఓట్లు లెక్కింపుకు 28 టెబుల్స్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు, ప్రతి టేబుల్ కు కౌంటింగ్ సిబ్బందితో పాటు, టేబుల్ సూపర్వైజర్, రో ఇన్చార్జి, షిఫ్ట్ ఇన్చార్జి ని నియమించటం జరిగిందన్నరు. ఓట్లు లెక్కింపుకు మూడు షిఫ్టులలో ఉద్యోగులను నియమించటం జరిగిందన్నారు. కౌంటింగ్ టేబుల్ వద్దకు వచ్చిన బ్యాలెట్ బ్యాక్స్ ను నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సీల్, ఫారాలు తనిఖీ చేసి, అభ్యర్ధుల ఏజెంట్లకు చూపించి బ్యాలెట్ పేపర్లును వెలుపలకి తీయాల్సి ఉంటుందన్నారు. బ్యాలెట్ పేపర్లు అత్యంత జాగ్రత్తగా హ్యాండ్లిగ్ చేయాలని, సక్రమంగా ట్రేలలో సర్దుకొని కౌంటింగ్ ప్రారంభించాలన్నారు. ఓట్లు చెల్లుబాటు కు సంబంధించి నిర్దేశించిన మిగతా 3వ పేజీలో

# కోటప్పకొండ తిరుణాళ్లకు ట్రాఫిక్ ఆంక్షలు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ఈనెల 26న జరగనున్న కోటప్పకొండ తిరునాళ్ళు కు పోలీస్ ఆంక్షలు అమల్లో ఉన్నాయని పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు అన్నారు. ఈ అంశాలను అందరూ పాటించాలని కోరారు. ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర పండుగ హెూదా కలిగిన కోటప్పకొండ తిరునాళ్ళ కు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నలుమూలల నుండి మాత్రమే కాకుండా తెలంగాణ రాష్ట్రం నుండి కూడా భక్తులు వేల సంఖ్యలో శ్రీ త్రికోటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి వస్తూ వుంటారు. దూం మిగతా 3వ పేజీలో

# కరెంట్ షాక్‌తో నలుగురు మృతి





- కాళీవన ఆశ్రమ గోశాల వద్ద దుర్ఘటన
- గో వ్యర్ధాలను బయటకు పంపే క్రమంలో ప్రమాదం
- ఈ సంఘటన దురదృష్టకరం : జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

**పెదకాకాని, మేజర్ న్యూస్ :** పెదకాకానిలోని శ్రీ కాళీవన ఆశ్రమ గోశాల వద్ద విద్యుత్ షాక్ తో సోమవారం నలుగురు వ్యక్తులు మృతి చెందారు. ఆశ్రమంలో గోవుల వ్యర్ధాలను మోటర్ ద్వారా బయటికి పంపిస్తూ ఉంటారు. గో వ్యర్ధాలు బయటికి పోకపోవటంతో వ్యర్ధాలను బయటకు పంపటానికి ఒక వ్యక్తి ఇనుప నిచ్చెన సాయంతో బావిలోకి దిగారు. విద్యుత్ షాక్ తో అతను అక్కడ చనిపోయాడు. విషయం తెలియక చనిపోయిన వ్యక్తిని రక్షించటం కోసం వరుసగా మరొక ముగ్గురు వ్యక్తులు బావిలోకి దిగి మృత్యువాత పడ్డారు. విషయం తెలిసిన వెంటనే గోశాల నిర్వహకులు వారిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ విలేకరులకు తెలిపారు. విద్యుత్ ఘాతంతో వారు మృతి చెందినట్లు సూచించారు. ప్రమాదంపై పెదకాకాని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుకు రంగం సిద్ధం చేశారు. తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురం మండలం, కట్టమూరు గ్రామానికి చెందిన మందడి శివరామ కాళీ బాబు (50) తెనాలి మండలం చినరావూరుకు చెందిన యాదగిరి బాలయ్య (45), గండాల మహంకాళి రావు (28), దుగ్గిరాల మండలం పెనుమూరు గ్రామానికి చెందిన యువకుల రాజేష్ (20) అక్కడికక్కడే మృతి చెందారని ఎస్పీ సతీష్ కుమార్ వివరించారు. ఇలాంటి సంఘటన జరగటం దురదృష్టకరమని ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పోస్ట్ మార్ట్ నిమిత్తం దేహాలను జిజిహెచ్ కి తరలించారు. కార్యక్రమంలో సీఐ టిఫి నారాయణస్వామి, తాసిల్దార్ కృష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ మరో సంచలన నిర్ణయం



- ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతోంది
- ప్రతిపక్ష హోదా ఇచ్చే పరిస్థితి ఈ ప్రభుత్వానికి లేదు
- ఇక నుంచి బయట ఉండే ప్రజా సమస్యలపై పోరాడుదాం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీ రాజకీయాల్లో అనూహ్య ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి. ఈ రోజు ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. తొలి రోజు సమావేశాలకు హజరైన వైసీపీ గవర్నర్ ప్రసంగం సమయంలోనే వాకౌట్ చేసి వెళ్లిపోయింది. పార్టీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో మాజీ సీఎం జగన్ సమావేశమయ్యారు. ఈ భేటీలో కీలక వ్యాఖ్యలు చేసారు. అసెంబ్లీకి హాజరు పైన నిర్ణయం వెల్ల డించారు. అదే విధంగా 2029 లో జరగాల్సిన ఎన్నికల పైన జగన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. పార్టీ నేతల సమావేశంలో జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వైసీపి కి ప్రతిపక్ష హెూదా ఇచ్చే ఉద్దేశం ప్రభుత్వం కి లేదని పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకూడదని సమావేశం లో నిర్ణయం తీసుకున్నారు. బయట వుండే ప్రజా సమస్యలపై పోరాడుదామని జగన్ చెప్పుకొ చ్చారు. ఇక, జమిలి ఎన్నికల పైన ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. జాతీయ స్థాయిలో సమీకరణాలు మారుతున్నాయని.. 2028 ఫిబ్రవరిలోనే జమిలి ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నట్లు చెబుతున్నా రని జగన్ పేర్కొన్నారు. ఇందు కోసం ఇప్పటికే మిగతా 3వ పేజీలో

## జగన్ & కో డ్రామాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** వైసిపి అధినేత, పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్ మోహన్ రెడ్డి & కో ఆరోజు అసెంబ్లీలో చేసిన డ్రామాను చూసి ప్రజలు నవ్వుకుంటు న్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఎద్దేవా చేశారు. సోమవారం ఏపీ అసెంబ్లీ సమావేశాలకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... అసెం బ్లీలో ప్రమాణ స్వీకార కార్యక్ర మానికి వచ్చిన జగన్ రెడ్డి, ఈ రోజు వరకు ప్రజా దేవాలయం లాంటి అసెంబ్లీ వైపు కన్నెత్తి చూడలేదని, అసెంబ్లీకి రాకాపోతే అనర్హతను వేస్తారనే భయంతో అసెంబ్లీకి వచ్చి, గవర్నర్ ప్రసంగం సమయంలో వారి సభ్యులతో "జగన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా" ఇవ్వాలని నినాదాలు చేయించి, వాక్ అవుట్ పేరుతో డ్రామాలు ఆడి బయటకి వెళ్ళిపోవటం చూసిన రాష్ట్ర ప్రజలలో చులకన అయ్యారని, నిన్నటి నుండి బ్లూ మీడియా మొదలు పేటియం బ్యాచ్ వరకు చెలరేగిపోయి "నిలదీస్తాడు, కడిగేస్తాడు" అని ఊదర గొట్టారని, కానీ జగన్ రెడ్డి ఫోటో దిగి వెళ్లిపోయాడని, ప్రతిపక్ష హోదా అనేది ప్రజలు,వ్యవస్థలు ఇవ్వాలి కానీ,డిమాండ్ చేసి, ఆందోళనలు చేస్తే రాదన్న విషయము జగన్ రెడ్డికి కూడా తెలుసునని "తెలుగుదేశం పార్టీ 2019 ఎన్నికల్లో 23 సీట్లు సాధించింది. నలుగురు ఎమ్మెల్యేలను లాగేస్తే చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా పోతుందంటూ జగన్ చేసిన కామెంట్స్ గుర్తు చేస్తున్నామని గళ్ళా మాధవి తెలిపారు. ప్రజా సమస్యల పై వైసిపికి నిజంగా చిత్తశుద్ధి ఉంటె ప్రతిపక్ష హోదానే అవసరం లేదని, అసెంబ్లీకి వస్తే చాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు.

## స్వయం సహాయక సంఘాల ఆర్ధికాభివృద్ధికి కృషి : కమిషనర్

**గుంటూరు మేజర్ న్యూస్ :** స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆర్ధికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని, అందులో భాగంగా మార్చి8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారి ఉత్పత్తులను ఈ-కామర్స్ ప్లాట్ ఫారంలో ఒకే రోజు లక్ష ఉత్పత్తులను అమ్మకం చేయడం ద్వారా గిన్నీస్ రికార్డ్ సాధించడానికి గుంటూరు నగరంలో ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వాములను చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మెప్మా సిబ్బందిని ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం కౌన్సిల్ సమావేశ మందిరంలో మెప్మా సిఎంఎంలు, సిఓలు, ఆర్పీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని స్వయం సహాయక సంఘాల సభ్యులు తాము ఉత్పత్తి చేసిన ఉత్పత్తులను ఆన్ లైన్ ఈ-కామర్స్ ద్వారా ఒకే రోజు లక్ష ఉత్పత్తులను అమ్మకం చేయడం ద్వారా షుమారు రూ.1 కోటి ఆదాయం సభ్యులకు అందేలా ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. ఈ నెల 16 నుండి ఉత్పత్తుల కొనుగోలుకు ఆర్డర్లను ప్రీబుకింగ్ ఆప్షన్ ఇవ్వబడుతుంద న్నారు. స్మార్ట్ సెల్ ఫోన్లో ప్లే స్టోర్ లో డబ్ల్యుఓడబ్ల్యుఈఈఎస్‌ఐ ని డౌన్లోడ్ చేసుకొని, మెప్మా సభ్యుల ఉత్పత్తులు కొనుగోలు చేయాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, మెప్మా పిడి విజయలక్ష్మీ, ఉపా సెల్ పిడి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నకరికల్లులో అగ్నిప్రమాదం

**నకరికల్లు, మేజర్ న్యూస్ :** నకరికల్లు గ్రామంలో అద్దంకి- నార్కెట్‌పల్లి హైవే కి దగ్గరలో సోమవారం వేకువ జామున జూలకంటి సతీష్ కి చెందిన ఫ్యాన్సీ స్టోర్‌లు నందు అగ్నిప్రమాదం చోటుచేసుకుంది, రెండు అంతస్తుల ఆ భవనంలో క్రింద అంతస్తులో వ్యాపారాన్ని నిర్వహిస్తూ , పై అంతస్తు నందు కుటుంబంతో సహా నివాసం ఉంటున్నారు. సతీష్ యొక్క బంధువులకు ఆరోగ్యం సరిలేక ఆసుపత్రిలో ఉండగా , ఆదివారం సాయంత్రం తన భార్య తో కలిసి వారిని పరామర్శించడానికి సత్తెనపల్లి వెళ్లగా ఇంట్లో అతని కుమారుడు మాత్రమే వున్నాడు. ఇంట్లో అకస్మాత్తుగా తెల్లవారుజామున సుమారు 3:30 గం లకు క్రింద వున్న దుకాణంలో మంటలు చెలరేగగా చుట్టు ప్రక్కల వారు చూసి పోలీసులకు సమాచారం ఇవ్వగా,పోలీసులు మరియు ఫైర్ ఇంజిన్ అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు.లక్షలలో ఆస్తినష్టం జరిగినట్లు సమాచారం.

## 25వ డివిజన్ అభివృద్ధికి విశేష కృషి : చంద్రగిరి కరుణ కుమారి



**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లోని 25వ పరిధిలో ఉన్న ఆదర్శనగర్ లో ఉన్న టవర్ దగ్గర నుంచి మిర్చి యార్డుకు పడమర వైపు ఉన్న రోడ్డుకు కనెక్టివిటీ మెటల్ రోడ్డు వర్క్ జరుగుతున్న పనులను 25 వ వార్డు కార్పొరేటర్ చంద్రగిరి కరుణ కుమారి పరిశీలించారు. డివిజనప్పటికీ విశేష కృషి చేస్తున్నామని డివిజన్ లోని అన్ని కాలనీలో ఉన్న రోడ్లకు మనమత్తులు చేయించడంతోపాటు అవసరమైన చోట్ల కొత్త సిసి రోడ్లకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రెడ్డి, ఒర్సు కొండలు, వెంకటేశ్వర్ రెడ్డి,రాఘవమ్మ,వైసిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ అధికారులకు ఎమ్మెల్సీ పోలింగ్ కిట్లను అందజేత



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణా – గుంటూరు పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బందికి అందించాల్సిన బ్యాలెట్ బాక్సులు , స్టాట్యుటరీ నాన్ స్టాట్యుటరీ ఫారాలతో కూడిన కిట్లను సోమవారం రాత్రి స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ తో కలసి పరిశీలిం చారు. మెటీరియల్ మేనేజ్మెంట్ మరియు బ్యాలెట్ బాక్సుల నోడల్ అధికారి అయిన జిల్లా పరిషత్ సిఇఓ జ్యోతిబసు ను బ్యాలెట్ బాక్సులకు సీరియల్ నెంబర్లు వేసి వాటిని పోలింగ్ స్టేషన్ల వారీగా సిద్ధపరచాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అలాగే పోలింగ్ నిర్వహణకు సంబంధించి పోలింగ్ సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ద్వారా అందించాల్సిన స్టాట్యుటరీ మరియు నాన్ స్టాట్యుటరీ ఫారాల కిట్లను ఎలాంటి పొరపాట్లు లేకుండా సిద్ధపరచాలన్నారు. స్థానిక ఏ. సి కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ద్వారా ఫిబ్రవరి 26 వ తేది ఉదయం నుండి బ్యాలెట్ బాక్సులు , పోలింగ్ మెటీరియల్ ను పోలింగ్ సిబ్బందికి అందించాల్సి వున్నందున అందుకు తగ్గ ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో డిఆర్ఓ షేక్. ఖాజావలి, జెడ్పీ సిఇఓ జ్యోతిబసు, ఎలెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

### అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి : నగర కమీషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 27న జరగనున్న గుంటూరు కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు నోడల్ అధికారులను ఆదేశించారు. సోమవారం కమీషనర్ ఛాంబర్ నందు యం.యల్.సి ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ స్టేషన్లలో మౌలిక వసతుల కల్పన పై యం.యల్.సి ఎన్నికల విధులు కేటాయించబడిన నోడల్ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తీసుకోవాల్సిన చర్యల పై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఈ నెల 27న జరగనున్న యం.యల్.సి ఎన్నికలకు సంబంధించి విధులు కేటాయించ బడిన నోడల్ అధికారులు పోలింగ్ స్టేషన్ల లో పారిశుధ్య పనులు, అవసరమైన బ్యారికేడింగ్, త్రాగు నీరు మరియు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. ఎన్నికల నిర్వహ ణలో వీడియోగ్రాఫర్లు ప్రతి పోలింగ స్టేషన్లో ఉండే లా చూడాలని, వెబ్ కాస్టింగ్ వంటివి తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఎన్నికలు జరిగే సమయంలో బి.యల్.ఓ లు అందుబాటులో ఉండా లని నోడల్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ పద్మనాభరావు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## మార్చి 15 లోపు మీడియా డివైజ్ డిస్ప్లే ఫీజు బకాయిలు చెల్లించాలి : కమిషనర్

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** నగర పాలక సంస్థకు చెల్లించాల్సిన మీడియా డివైజ్ డిస్ప్లే ఫీజు బకాయిలను మార్చి 15 వ తేదీ లోపు ఏజెన్సీల వారు చెల్లించాలని, లేని పక్షంలో సదరు హోర్డింగ్ లను తొలగించాలని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. సోమవారం అడ్వర్టైజింగ్ ఏజెన్సీలతో పట్టణ ప్రణాళిక అధికారులతో కమీషనర్ ఛాంబర్ నందు బకాయిల వసూళ్ళ పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సదరు సమావేశం నందు తొలుత, ఏజెన్సీల వారీగా నగర పాలక సంస్థకు చెల్లించవలసిన బకాయిలు, వారు చెల్లించిన వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి సంబంధించిన హోర్డింగ్ బకాయిలను, ఎరియర్స్ మార్చి 15 లోపు నూరు శాతం చెల్లించాలని, లేని పక్షంలో సదరు బోర్డులను తొలగిస్తామని ఏజెన్సి ల వారిని హెచ్చరించారు. సమావేశంలో సిటీ ప్లానర్ రాంబాబు, డి.సి.పి సూరజ్ కుమార్, ఏ.సి.పి లు రహమాన్, వెంకటేశ్వర రావు, మల్లికార్జున, టి.పి.యస్ లు, టి.పి.బి.ఓ లు అడ్వర్టైజింగ్ ఏజెన్సీల వారు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి సరఫరాకు ముందస్తు చర్యలు తీసుకోవాలి : కమిషనర్



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో రానున్న వేసవిలో త్రాగునీటి సరఫరాలో ఏ సమస్య రాకుండా ఇంజినీరింగ్ అధికారులు తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఉండవల్లి, హెడ్ వాటర్ వర్క్స్ వద్ద ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం కమీషనర్ ఉండవల్లి పంపింగ్ హౌస్ ని పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తొలుత ప్రస్తుతం ప్రకాశం బ్యారేజి నీటి నిల్వ, ఉండవల్లి పంపింగ్ కేంద్రం నుండి ప్రతి రోజు ఎంత నీరు గుంటూరు నగరపాలక సంస్థకు డ్రా చేస్తుంది, మోటార్ల కెపాసిటి, పనితీరు తదితర అంశాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకొని మాట్లాడుతూ పంపింగ్ కేంద్రం ఇన్ టేక్ వెల్ లోని 5 మోటార్లు వర్కింగ్ లోకి తీసుకురావాలన్నారు. 5 మోటార్లు రన్నింగ్ ద్వారా అవుట్ సైడ్ మోటార్లను నిలిపివేయడం జరుగుతుందని, తద్వారా నీటి వృధా తగ్గడం, విద్యుత్ ఆదా జరుగుతుంద ని తెలిపారు. అలాగే వేసవిలో నగరంలో త్రాగునీటి సరఫరా సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఉండవల్లి పంప్ హౌస్, తక్కెల్లపాడు హెడ్ వాటర్ వర్క్స్ దగ్గర ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు లేకుండా భాధ్యత తీసుకోవాలన్నారు. ఇప్పటికే రిజర్వాయర్ల వారీగా త్రాగునీటి పైప్ లైన్ల లీకుల మరమత్తులు పూర్తి చేయాలని ఆదేశించామని తెలిపారు. అనంతరం ఆనందపేటలో అవుట్ ఫాల్ డ్రైన్ పూడిక తీత పనులను పరిశీలించి, నూరు శాతం పూడిక తీత పనులు జరగాలన్నారు. ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులు పూడికతీత పనులను సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. పర్యటనలో ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, ఈఈ కోటేశ్వరరావు, డిఈఈ శ్రీనివాస్, ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ నాయకులు నారాయణరెడ్డి, అంజిరెడ్డి,ఇంజనీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బుడమేరు ముంపు నిధుల వినియోగంలో పారదర్శకత ఉంది




- కలెక్టర్ అనుమతితో 9.23 కోట్లు ఖర్చు
- పూర్తి వివరాలతో ప్రభుత్వానికి నివేదిక పంపాము
- నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** బుడమేరు ముంపు నిధులను జీఎంసికి రీ అంబర్స్ చేసిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ గత ఏడాది సెప్టెంబర్ లో విజయవాడలో జరిగిన బుడమేరు వరదల ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విపత్తుల నిర్వహణలో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ ఆహార, త్రాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేశామని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ మార్గదర్శకాల మేరకు వారు తెలిపిన బృందాలకు అందించామన్నారు. అనంతరం గుంటూరు నగరపాలక సంస్థ ఖర్చు చేసిన రూ.9.23 కోట్లకు పూర్తి వివరాలతో గుంటూరు జిల్లా కలెక్టర్ ఆమోదంతో రాష్ట్ర ప్రభుత్వానికి పంపామన్నారు. అందుకు సంబంధించిన నిధుల్లో 2024, డిశంబర్ 20న రూ.3,69,18,842 నగరపాలక సంస్థ అకౌంట్ కి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ద్వారా నగరపాలక సంస్థకు జమ కాబడినవని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గత ఏడాది విజయవాడలో వరదల ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఆహారం, త్రాగునీరు అందించడానికి గుంటూరు నగరపాలక సంస్థ నుండి రూ.9,22,97,105 ఖర్చు చేయడం జరిగిందని, సదరు ఖర్చులు తిరిగి గుంటూరు నగరపాలక సంస్థకు రీ అంబర్స్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం 2024,డిశంబర్ 12న జిఓ.ఆర్టీ.నం.77, 2025,జనవరి 20న జిఒ.ఆర్టీ.నం.13ని విడుదల చేసిందని, అందుకు అనుగుణంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ప్రొసీడింగ్ లు కూడా జారీ చేశారని తెలిపారు. అందులో భాగంగా తొలి విడతగా 2024,డిశంబర్ 20న జీఎంసి అకౌంట్ కి రూ.3,69,18,842 జమ చేయడం జరిగిందని, మిగిలిన రూ.5,53,78,263 పేమెంట్ త్వరలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ద్వారా విడుదల కానున్నట్లు తెలిపారు.

# చట్టసభలంటే గౌరవముందా జగన్?

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

చట్టసభలపై గౌరవముందా? ప్రతిపక్ష హెూదా అడిగితే ఇచ్చేదా ? ప్రజలు కనీసం 11 సీట్లయినా ఇచ్చారు. గౌరవంగా శాసనసభకు వచ్చి ప్రజా సమస్యలపై ప్రశ్నించు. లేదంటే తోక ముడిచి వెళ్లిపో. ప్రతిపక్ష హెూదా అంటే ఏమిటో కూడా తెలియని జగన్ ఒక పార్టీకి అధ్యక్షుడు ఎలా అయ్యారో తెలియడం లేదు' అంటూ గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ ఎద్దేవా చేశారు. సోమవారం బడ్జెట్ సమావేశాల అనంతరం ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ప్రజా సమస్యలను మాట్లాడటానికి కేవలం ప్రతిపక్ష నాయకుడే అయ్యుండాలా ? అని జగన్ ను ప్రశ్నించారు. వైసీపీ నాయకుల తీరు చూస్తుంటే అసెంబ్లీ సమావేశాలకు ఏదో అలా వచ్చామా ? ఇలా వెళ్లామా ? టీవీల్లో కనిపించామా ? అన్నట్లు ఉందిగానీ, చట్టసభలపై గౌరవ ఉన్నట్లు కనిపించడం లేదని విమర్శించారు. 151 సీట్లు ఇచ్చి సీఎం కుర్చీపై కూర్చోబెడితే రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చారని, అరాచకాలు, అన్యాయాలతో ప్రజలను పీడించారని గుర్తు చేశారు. అందుకే ప్రజలు 11 సీట్లతో సీఎం సీటు నుంచి కిందకు పడేశారని తెలిపారు. అసలు ప్రజలు ఎందుకు మిమ్మల్ని తిరస్కరించారో అది తెలుసుకోకుండా ప్రతిపక్ష హెూదా కోసం అడగడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజల పక్షాన ప్రశ్నించాలనుకుంటే దీనికి తగిన సమయం ఇచ్చేందుకు స్పీకర్ సిద్ధంగా ఉన్నారని, జగన్ కు ఎప్పుడూ అధికారం ధ్యాసేగానీ ప్రజల ఆలోచనలేదని పేర్కొన్నారు. బాధ్యతగల శాసనసభ్యులైతే అసెంబ్లీలో హుందాగా వ్యవహరించే వారని, జగన్ తోసహా వైసీపీ ఎమ్మెల్యేలంతా చౌకబారు ఆలోచనలతో ఉన్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజల తరపున పోరాడాలని, లేదంటే 11 సీట్లు కూడా దక్కవని హెచ్చరించారు.




**జగన్‌ను ప్రశ్నించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్**

# మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**వినుకొండ మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న దశల వారి ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా వినుకొండ మున్సిపల్ కార్యాలయం గేటు వద్ద భారీ ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా నాయకులు మారుతి వరప్రసాద్, బూదాల శ్రీనివాసరావులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం సామరస్య పూర్వకంగా ఆలోచించి పరిష్కరించాలని రాష్ట్రంలో లక్షల కోట్ల రూపాయలతో బడ్జెట్ ప్రవేశ పెట్టబోతున్న ఈ కూటమి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తూ పట్టణాలను నగరాలను గ్రామీణ ప్రాంతాలను పరిశుభ్రం చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గత ప్రభుత్వాలు సమ్మె సమయంలో




వారికి ఇచ్చిన వాగ్దానాలను అమలు జరపాలని వారు డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు సైతం కనీస వేతనాలు అమలు జరపాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఒకపక్క తీర్పులు చెప్తుంటే అవి పెడచెవిన పెట్టిన ప్రభుత్వాలు మున్సిపాలిటీలలో పనిచేస్తున్న దళిత బలహీన వర్గాల శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాయని వారు విమర్శించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. పర్మినెంట్ కార్మికులకు పెండింగ్ వేతనాలు మరియు డి ఏ లు వెంటనే విడుదల చేయాలని వారుకోరారు మున్సిపాలిటీలకు తగినట్లుగా కార్మికులను పెంచాలని వారు డిమాండ్ చేశారు డ్యూటీలో మరణించిన వారికి రిటైర్ అయిన వారికి పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు బూదాల శ్రీనివాసరావు ఏఐటియుసి నాయకులు పిన్ని బోయిన వెంకటేశ్వర్లు, కె. మల్లికార్జున యూనియన్ నాయకులు పచ్చి గొర్ల ఏసు, ఏసు పాదం, సాయిబాబు, ఇంజనీరింగ్ కార్మిక నాయకులు రేవళ్ళ శ్రీనివాస్, నాగూర్ వలీ, కంచర్ల కోటేశ్వరరావు, దేవమ్మ, కొండమ్మ, మరియమ్మ కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోటప్పకొండ తిరుణాళ్లకు ట్రాఫిక్ ఆంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాల నుండి వచ్చే వారు శ్రీ త్రికొటేశ్వర స్వామి వారిని స్వేచ్ఛగా దర్శనం చేసుకుని తిరిగి స్వగృహాలకు వెళ్ళడానికి పోలీస్ శాఖ తరపున తీసుకోవలసిన అన్ని చర్యలు తప్పకుండా తీసుకుంటామని, తిరునాళ్లకు వచ్చేవారు నరసరావు పేట చిలకలూరిపేట సంతమాగులూరు వైపు నుండి కోటప్పకొండకు వచ్చే మార్గాల గురించి పార్కింగ్ స్థలాల గురించి క్రింద తెలిపిన సూచనలను పాటించాలని తెలిపారు

**నరసరావుపేట వైపు నుండి కోటప్పకొండకు వచ్చు వారు**

1.నరసరావుపేట నుండి కోటప్పకొండ కు వచ్చు భక్తులు/ వి.ఐ.పి లు మొదలగు వారు, వారి వారి వాహనాలలో/ ఆర్టీసీ బస్సులలో ఉప్పలపాడు, పెట్లూరివారి పాలెం గ్రామం ఘాట్ రోడ్డు పక్కన గల విఐపి పార్కింగ్ నందు ప్రదేశమునకు చేరుకుని, క్రమ పద్ధతిలో వాహనాలను పార్కింగ్ చేసుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసిన బస్సులలో కొండపైకి చేరుకోవాలి.

2. తిరుగు ప్రయాణంలో పార్కింగ్ వెనుక వైపు ఏర్పాటు చేయబడిన మట్టి రోడ్డును ఉపయోగించి కొండకావూరు, పమిడిమర్రు మీదుగా పమిడిమర్రు రోడ్డును చేరి జేఎన్టీయూ కాలేజీ మీదుగా నరసరావుపేట, వినుకొండ హైవే పైకి చేరుకొని తిరిగి వెళ్ళవలయును.

3. నరసరావుపేట నుండి కోటప్పకొండకు వచ్చే ప్రభలు మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరి ఎల్లమంద, గురువాయపాలెం గ్రామాల మీదుగా సాయంత్రం 4 గంటలకు ప్రభల నిధి వద్దకు చేరుకోవాలి.

తరువాత అనుమతించబడవు.

**సంతమాగులూరు వైపు నుండి కోటప్పకొండకు వచ్చు వారు**

1. సంతమాగులూరు మరియు అద్దంకి మండలాల నుండి వచ్చు భక్తులు మిన్నెకల్లు నుండి లక్ష్మీపురం, వద్ద వాహనాలు పార్కింగ్ చేసుకొని పెట్లూరి వారి పాలెం మీదగా ఘాట్ రోడ్డు పక్కన గల జనరల్ పార్కింగ్ కు వెళ్లవలెను. మిన్నేకల్లు నుండి కోటప్పకొండ వైపు వాహనాలు అనుమతించబడవు.

2. సంతమాగులూరు మరియు అద్దంకి మండలం నుండి ప్రభల వద్దకు వచ్చు వారు మిన్నెకల్లు తంగేడు మల్లి, గురిజేపల్లి, యు టి గ్రామాల మీదుగా ప్రభల నిధికి చేరుకోవాలి. మినెకల్లు నుండి కోటప్పకొండ వైపు ట్రాఫిక్ అనుమతింపబడదు.

**చిలకలూరిపేట వైపు నుండి వచ్చు వాహనదారులు**

1. చిలకలూరిపేట నుండి వచ్చు భక్తులు పురుషోత్తపట్నం, యడవల్లి, యు టి సెంటర్ నుండి క్వారీ (క్రషర్) మార్గం గుండా వచ్చి వీఐపీ పార్కింగ్ నందు వాహనాలను పార్కింగ్ చేసుకోవాలి.

2.తిరుగు ప్రయాణంలో క్రషర్ రోడ్డు మీదుగా యు టి జంక్షన్ ను చేరి యక్కలవారిపాలెం, కమ్మవారిపాలెం మీదుగా చెరువు రోడ్డు చేరిచిలకలూరిపేట వెళ్ళవలెను.

3. చిలకలూరిపేట నుండి వెళ్ళు ప్రభలు పురుషోత్తపట్నం, యడవల్లి మీదుగా యు టి జంక్షన్ చేరి నిధి దారి గుండా ప్రభల స్టాండు కు చేరవలెను.

4.చిలకలూరిపేట నుండి వచ్చు ట్రాక్టర్లు పురుషోత్తపట్నం, యడవల్లి, అట్టల ఫ్యాక్టరీ రోడ్ నుండి కట్టుబడివారిపాలెం మీదుగా ప్రభల స్టాండ్ కు చేరవలెను.

5.ఘాట్ రోడ్డులో నడిచి వెళ్ళు భక్తులకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు అనుమతించబడదు.

6. కొండపైకి వెళ్లి భక్తులు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు మెట్ల దారిలో మాత్రమే నడిచి వెళ్ళవలెను.

7. ఏ ఎంరెడ్డి కాలేజీ ఎదురుగా గల పోలీసు చెక్‌పోస్టు నుండి కోటప్పకొండ వైపు వాహనాలకు అనుమతి లేదు.

8. యలమంద, గురువాయపాలెం వైపు నుండి వచ్చు భక్తులు బాతింగ్ ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన ఐరన్ బ్రిడ్జ్ ను చేరి, యాదవ సత్రంనకు వెనుక గల పార్కింగ్ ప్రదేశం నందు వాహనాలను పార్కు చేసుకొనవలెను.

9. రెడ్ల సత్రం, యాదవ సత్రాల వైపు నుండి నరసరావుపేటకి వెళ్ళు వాహనాలు, చిలకలూరిపేట మేజర్ కెనాల్ మీద ఏర్పాటు చేసిన రూట్ లో మాత్రమే వెళ్లి ఏ ఎం రెడ్డి కాలేజి వద్ద నరసరావుపేట బైపాస్‌కు వెళ్లవలయును. గురవాయపాలెం, యల్లమంద మీదుగా నరసరావుపేట వైపుకు వెళ్ళుటకు ఎటువంటి వాహనములు అనుమంతించబడవు. త్రికోటేశ్వర స్వామి దర్శనానికి వచ్చి భక్తులు మీకు అందుబాటులో ఉన్న పార్కింగ్ ప్రదేశాన్ని ఎంచుకుని అక్కడ మీ వాహనాలను పార్కింగ్ చేసుకొనవలెను.

**భక్తులకు సూచనలు**

1. మీ విలువైన వస్తువులు అనగా సెల్ ఫోన్లు, బంగారం మరియు డబ్బులకు సంబంధించి జాగ్రత్తగా ఉండండి.

2. మీ వాహనాలను మీకు కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చేసుకొని లాక్ చేసుకోగలరు. రోడ్లమీద ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలుపరాదు.

3. చిన్నపిల్లలని మీ వెంట జాగ్రత్తగా తప్పిపోకుండా చూసుకోవాలని పోలీసు వారి విజ్ఞప్తి. ఎవరైనా పిల్లలు గానీ, పెద్దలుగానీ తప్పిపోయిన యెడల కంట్రోల్ రూమ్ నందు సంప్రదించగలరని తెలిపారు.

## ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపు చారిత్రక అవసరం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ఉమ్మడి కృష్ణా,గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపు చారిత్రక అవసరం అని మేధావులు చెబుతున్నాయి. అత్యధిక ప్రజాదరణ తో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ... జరుగుతున్న ఎన్నికలు కావడంతో ఒక ప్రత్యేకత సంతరించు కున్నాయి. పొత్తులో భాగంగా తన టికెట్ ను త్యాగం చేసిన నాయకుడు ఆలపాటి.తప్పకుండా గెలిచే స్థానాన్ని పార్టీ ఆదేశాల మేరకు తృణప్రాయంగా వదిలి వేసిన త్యాగమూర్తి.తాను చేసిన త్యాగానికి ప్రతిఫలంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్సీ గా పోటీ చేసే అవకాశం కల్పించారు.మొత్తంగా రెండు ఉమ్మడి జిల్లాలు,షుమారు 5 కొత్త జిల్లాల పరిధిలోని 33 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఈ ఎన్నికలు 27 వ తేదీన జరుగనున్నాయి.మూడు లక్షల ఎనభై వేల వరకు ఉన్న పట్ట భద్రుల ఓటర్లు ఇప్పటికే ఓటు ఎవరికి వేయాలో స్పష్టంగా ఉ న్నారు.గత చరిత్రను బేరీజు వేసుకొని,భవిషత్తు ను దృష్టిలో పెట్టుకొని ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను గెలిపించుకోవాల్సిన పరిస్థితి అని ముక్త కంఠంతో నినదిస్తున్నారు. గాడి తప్పిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దేందుకు చర్యలు తీసుకుంటూనే... ఇచ్చిన హామీలు ప్రజల సంక్షేమాన్ని సమానంగా నిర్వహిస్తూ ముఖ్య మంత్రి చంద్రబాబు కూటమి ప్రభుత్వం ప్రజలకు జవాబు దారిగా వ్యవహరిస్తూ ముందుకు సాగుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో జరుగుతున్న ఎన్నికలు కావడంతో ఒక ప్రత్యేకత ఏర్పడింది. వైకాపా ఎన్నికల పోటీ నుంచి వైదొలగింది.దీంతో పోటీ ద్విముఖంగా మారింది.ప్రభుత్వంలో ఉన్న కూటమి అభ్యర్థిని గెలిపించుకోవడం వలన మన ప్రాంతానికి అధిక అభివృద్ధి జరిగేలా ఆలపాటి చొరవ తీసుకుంటారు. తనకున్న ప్రభుత్వ మద్దతుతో అనేక పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు చేసే అవకాశం రాజేంద్ర ప్రసాద కు మాత్రమే ఉంది అనడంలో ఎటువంటి సందేహం అవసరం లేదు.సుధీర్ఘ కాలం రాజకీయాల్లో ఉంటూ మంత్రిగా,ఎమ్మెల్యే గా ,ప్రతిపక్షంలో నాయకుడిగా ప్రజల తరపున పని చేసిన అనుభవం ఆయనది.ప్రభుత్వం సైతం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ఎన్నికల్లో ఆలపాటి నీ గెలిపించుకుంటే అన్ని రకాలుగా మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది.అలాగే గెలిచాక వాట్స్ ఆప్ దూరంలో ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి ఆలపాటి.ఉమ్మడి జిల్లాలో ప్రతి గ్రామం,పట్టణంలో తనకంటూ అభిమానులు సంపాదించుకున్న ఆలపాటి ఇప్పటికే తన క్రణాళికను స్పష్టంగా ప్రజల ముందుకు తీసుకు వచ్చారు.అధిక ప్రాధాన్యత గల రాజధాని ప్రాంతంలో ఉన్న ఈ ఎమ్మెల్సీ స్థానం ఎంతో కీలకం.పార్టీలో సీనియర్ నాయకుల్లో ఒకరైన రాజేంద్ర ప్రసాద్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడి,మంత్రి లోకేష్ కు అత్యంత సన్నిహితుడు. వారిరువురూ సైతం ఆలపాటి గెలుపు కోసం ఎదురు చూస్తున్నారు.ఆలపాటి గెలిస్తే నిరుద్యోగుల కోసం పనిచేస్తారు.

# జగన్ మరో సంచలన నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

సమాయత్తం కావాలని సూచించారు.

**ప్రభుత్వం పై వ్యతిరేకత**

క్షేత్ర స్థాయిలో ప్రభుత్వం మీద వ్యతిరేకత తీవ్రంగా ఉందని జగన్ వ్యాఖ్యానించారు. మనం యుద్ధ రంగంలో ఉన్నాం, విజయం దిశగా అడుగులు వేయాలని సూచించారు. ప్రజా సమస్యల విషయం లో రాజీలేని పోరాటం చేయాలన్నారు. నిజాయితీగా, చిత్తశుద్ధితో ప్రజల తరపున పోరాటం చేయా లని పేర్కొన్నారు. ప్రజలకు తోడుగా, ప్రజల్లో ఉంటే గెలుపు సాధించినట్టేనని వ్యాఖ్యానించారు. దీని కారణంగానే ప్రజాసమస్యలపై పోరాటంలో వెనుకడుగు వేయొద్దని చెప్పారు. ఈ ప్రభుత్వాన్ని చూసి భయపడాల్సిన అవసరం లేదన్నారు. తాను ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రతిపక్షంలో మన సమర్థతను నిరూపించుకోవడానికి ఇదొక అవకాశంగా పేర్కొన్నారు.

# ఏకాగ్రతగా ఎమ్మెల్సీ ఓట్లను లెక్కించాలి

(మొదటి పేజీ తరువాయి)

మార్గదర్శకాలపై అవగాహన ఉండి కౌంటింగ్ సమయంలో సందేహాలకు తావు లేకుండా ఖచ్చితంగా పాటించాలన్నారు. అభ్యర్థులకు మొదటి రౌండ్ లో నిర్దేశిత ఆధిక్యం రాకపోతే కౌంటింగ్ రెండు, మూడు రోజులు కొనసాగే అవకాశం ఉన్నందున షిఫ్ట్ వారీగా విధులు కేటాయించిన వారు ప్రతిరోజు నిర్దేశిత సమయానికి కౌంటింగ్ కేంద్రంలో రిపోర్ట్ చేయాల్సి ఉంటుందన్నారు. కౌంటింగ్ సిబ్బందికి ఇచ్చిన హ్యాండ్ బుక్ ను పూర్తిగా చదివి మార్గదర్శకాలను అవగాహన చేసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్లు లెక్కింపు సమయంలో పాటించాల్సిన నిబంధనలు, అనుసరించాల్సిన విధానాలపై జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రం వద్ద కు వచ్చిన బ్యాలెట్ బాక్స్ లు తీసుకువచ్చినప్పుడు పోలింగ్ కేంద్రం, పోలైన ఓట్లు, తదితర వివరాలు పూర్తిగా సరిచూసుకొని బాక్స్ లు ఓపెన్ చేసి కౌంటింగ్ ప్రారంభించాలన్నారు. శాసనమండలి ఎన్నికల్లో అభ్యర్థులకు నిర్దేశిత ఆధిక్యం వచ్చే వరకు పదే పదే బ్యాలెట్ పేపర్లలో నమోదైన ప్రాధాన్యతను పదే పదే లెక్కించాల్సి ఉన్నందున, బాలెట్ పేపర్లు జాగ్రత్తగా హ్యాండ్లిగ్ చేయాలన్నారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్ జిల్లాల డిఆర్ఓలు ఎన్ ఎస్ కే ఖాజావలి, మురళి, గంగాధర గౌడ్, చంద్రశేఖర్, ఏలూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ముక్కంటి, కౌంటింగ్ పర్యవేక్షణ విధులు కేటాయించిన ఉమ్మడి కృష్ణా – గుంటూరు జిల్లా పరిధిలోని రెవెన్యూ డివిజన్ అధికారులు, కౌంటింగ్ విధులు కేటాయించిన అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న చదలవాడ, ప్రత్తిపాటి



**నరసరావుపేట, మేజర్ న్యూస్**

రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుండి జరుగుతున్నాయి. ఈ బడ్జెట్ సమావేశాల్లో నరసరావుపేట శాసనసభ్యులు డా.చదలవాడ అరవింద బాబు, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు.

## మూడోరోజు విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:**

కేంద్ర ప్రభుత్వం న్యాయవాద చట్ట సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని మూడో రోజు సత్తెనపల్లి న్యాయవాదులు విధులను బహిష్కరించారు. సత్తెనపల్లి పట్టణం తాలూక న్యాయస్థానం ప్రాంగణంలో ఉన్న న్యాయ దేవత విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లా బార్ ఫెడరేషన్ పిలుపులో భాగంగా సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంబాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నాలుగు కోర్టు విధులకు హాజరు కాలేదు. కేంద్ర ప్రభుత్వం న్యాయవాద చట్టం(1960)ను సవరణ చేయాలి అని కేంద్ర ప్రభుత్వం బిల్లును తయారు చేయటాన్ని న్యాయవాదులు తీవ్రంగా వ్యతిరేకించారు. దానిలో భాగంగా మూడవ రోజు న్యాయవాదులు విధులు బహిష్కరించి నినాదాలు చేస్తూ తమ నిరసన ను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంబాల అనిల్ కుమార్, బి.ఎల్. చిన్నయ్య, కళ్ళం వీర భాస్కరరెడ్డి,దివ్వెల శ్రీనివాసరావు, జొన్నల గడ్డ విజయ్ కుమార్, రాజశేఖరుని గోపాల కృష్ణమూర్తి, బి.అమర్ నాయక్, షేక్ నాగూర్ బాబు, బాదరబోయిన వెంకటేశ్వరరావు, పిట్టల సురేష్, షేక్ నాగులా, తెనాలి జ్యోతి బాబు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌గా కె.వి ఆనంద్

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :**

సత్తెనపల్లి మున్సిపల్ కమిషనర్‌గా కె.వి ఆనంద్ సోమ వారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో గుంటూరు నగరపాలక సంస్థలో శానిటరీ సూపర్వైజర్‌గా పనిచేసి పదోన్న తిపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది అతనికి ఘన స్వాగతం పలికారు. పూల బొకేలు, శాలువాలతో చిరుచిత్కారం చేశారు అనంతరం కె.వి ఆనంద్ మాట్లాడుతూ సత్తెనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపించడంలో మీ అందరి సహాయ సహకారాలు కావాలన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి శక్తివంతం లేకుండా పనిచేస్తానని తెలిపారు. అనంతరం మున్సిపల్ సిబ్బందితో సమావేశమయ్యారు.



# సిబార్‌తో ఏపీ ఎస్ఆర్ఎం ఎంవోయూ

**మంగళగిరి మేజర్ న్యూస్:**

రాష్ట్రంలో ఉత్తమ డెంటల్ కళాశాలగా పేరున్న సిబార్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ (సిబార్)తో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ సోమవారం అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. హెల్త్ కేర్ రీసెర్చ్ విషయంలోనూ, దంత సమస్యలు, వాటి పరిష్కారంపై ప్రజల్లో సమగ్ర అవగాహన పెంపొందించే విషయంలోనూ ఈ ఎంవోయూ. ఉపకరిస్తుందని ఎస్ఆర్ఎం, సిబార్లు అభిప్రాయపడ్డాయి. సోమవారం ఉదయం యూనివర్సిటీలో జరిగిన అవగాహన ఒప్పంద సమావేశంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్, సబార్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట రమణారెడ్డి, డీన్ డాక్టర్ క్రిష్ణప్రసాదు ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేశారు. ఎంవోయూ నేపథ్యంలో డాక్టర్ క్రిష్ణప్రసాద్ సిబార్ ఇనిస్టిట్యూట్ ప్రగతిని, రీసెర్చ్ పురోగతిని వివరించారు. అదేవిధంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మనోజ్ కుమార్ ఆరోరా యూనివర్సిటీలో కొనసాగుతున్న పరిశోధనల పురోగతిని వివరించి అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ వర్సిటీగా ఏపీ ఎస్ఆర్ఎంను అభివృద్ధి పర్చడమే తమ ముందున్న లక్ష్యంగా పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆర్ ప్రేమ్ కుమార్, రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ రంజిత్ రాపా, ఇంజినీరింగ్ స్కూల్ డీన్ డాక్టర్ సీవీ టామి యూనివర్సిటీలో జరిగే బోధన, పరిశోధనలతో పాటు మౌలిక సదుపాయాల గురించి వివరించారు. ఎంవోయూలో కీలకంగా వ్యవహరించిన ఈ సీ ఈ హెడ్ డాక్టర్ కేవీ సునీత ఎంవోయూ వివరాలను వెల్లడించారు. సిబార్ కళాశాలతో జరిగిన ఎంవోయూ వల్ల రెండు సంస్థల మధ్య పరిశోధనల పరంగా వేగం పెరిగే వీలుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని పరస్పరం మార్చుకోవడం, సంయుక్త పరిశోధనలు, టిష్యూ శాంపిల్స్ సేకరణలో డేటా కలెక్షన్, బయో మెడికల్ రీసెర్చ్, క్లినికల్ ట్రయల్స్, సంయుక్తంగా దంత వైద్య శిబిరాల నిర్వహణ వంటి కీలక అంశాల్లో పురోగతి పెరుగుతుందని డాక్టర్ సునీత పేర్కొన్నారు. ఆనంతరం ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. ఈ సమావేశంలో సిబార్ డెంటల్ కళాశాలకు చెందిన డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ రవీంద్రనాథ్, ఎస్ఆర్ఎం వర్సిటీకి చెందిన డాక్టర్ జయశీలన్ డాక్టర్ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.



### విద్యార్థులకు ప్రశంసలు:

ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 15,16 తేదీల్లో ఢిల్లీ డాక్టర్ అంబేద్కర్ వర్సిటీలో డెంటల్ విభాగానికి చెందిన సృజనాత్మక పరిశోధనల కాన్ఫరెన్సు జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఏపీ ఎస్ఆర్ఎం విద్యార్థులు సిబార్ సహకారంతో తయారు చేసిన లేటెస్ట్ టెక్నాలజీ డెంటల్ చైర్ ను ప్ర దర్శించారు. దీన్ని తయారు చేయడంతో కృషి చేసిన విద్యార్థులు ఎం కోటేశ్వరరావు, దారపురెడ్డి దివ్య దీక్షిత, ధారవత్ మాదురిలను ఎస్ఆర్ఎం వైస్ ఛాన్సలర్ మనోజ్ అరోరా అభినందించారు.

## మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:**

పట్టణంలోని శ్రీ సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో సోమ వారం నుండి శివరాత్రి ఉత్సవాలు ప్రారంభమైనాయి. అంకు రార్పణ, కలశ స్థాపన కార్యక్రమాలు జరిగాయి. ఆశ్రమం వంశ పారం పర్య ధర్మకర్త మాతాధిపతులు లలితాంబ మాతాజీ ఆధ్వ ర్యంలో ఋత్వికులు ఈ కార్యక్రమం నిర్వహించారు. మంగళ వారం రోజు గణపతి సుబహ్మణ్య రుద్ర హెూమం, బుధవారం శివ కళ్యాణం, అన్నదానం జరుగుతాయని మాతాజీ తెలిపారు.

## టీచ్ అబ్జర్వేషన్స్‌లో రాష్ట్రంలోనే మొదటి స్థానం గుంటూరుదే

**గుంటూరు, మేజర్ న్యూస్ :**

టీచ్ క్లాస్ రూమ్స్ అబ్జర్వేషన్స్ మీద గుంటూరు ఈస్ట్ మండల్ అండ్ గుంటూరు వెస్ట్ మండల్స్‌కు సంబం దించి రివ్యూ మీటింగ్ ను సోమవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మీటింగ్‌లో ఎంఈఓలు ఖుద్దూస్, బీవీ. రమణయ్య, జ్యోతికిరణ్, నాగేంద్రమ్మ పాల్గొని టీచ్ అబ్జర్వర్స్ ని ఉద్దేశించి మాట్లాడం జరిగింది. ఈ సందర్భంగా స్టేట్ కోఆర్డినేటర్ తోట వీరయ్య మాట్లాడుతూ ఆగష్టు 24 నుంచి ఇప్పటివరకు టీచ్ అబ్జర్వర్స్ ఎన్ని అబ్జెర్వేషన్స్ చేసారు, ఇంకా ఎన్ని చేయాలి అని ప్రతి ఒక్క అబ్జర్వర్ ని అడిగి వివరాలు తెలుసుకోవడం జరిగింది. టెక్నికల్ అంశాలకు సంబంధించి ప్రోబ్లమ్స్ ని పరిష్కారం చేయడం జరిగింది. ప్రతి నెల ఇటువంటి రివ్యూ మీటింగ్స్ కండక్ట్ చేయాలనీ అబ్జర్వర్స్ అందరూ అడగడం జరిగింది. టీచ్ అబ్జెర్వేషన్స్ లో గుంటూరు జిల్లా రాష్ట్రము లోని అన్ని జిల్లాల కంటే మొదటి స్థానము లో ఉన్నదని, దీనికి మీ అందరి కృషి కారణం అని డి ఈ ఓ సీవీ రేణుక అభినందించారని చెప్పడం జరిగింది.



## కోటప్పకొండకు 280 ప్రత్యేక బస్సు సర్వీసులు

**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:**

మహాశివరాత్రి పండుగ సందర్భంగా నరసరావు పేట ఆర్టీసీ డిపో నుంచి కోటప్పకొండ శైవక్షేత్రానికి 280 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు అధికారులు సోమవారం ప్రకటనలో తెలిపారు.

అదేవిధంగా కోటప్పకొండ ఘాట్ రోడ్డు నుంచి ఎగువ భాగానికి మరో 85 శేషాద్రి బస్సులు సిద్ధం చేసినట్లు చెప్పారు. ఇప్పటికే డిపో ప్రయాణ ప్రాంగణంలో కౌంటర్లు ఏర్పాటు చేశారు. టిక్కెట్ ధరలు నరసరావుపేట నుంచి కొండ దిగువ వరకు రూ.30 కాగా, ఎగువకు రూ.25 నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం, ఈ సదావకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవా లని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# పిడిఎఫ్ ఎమ్మెల్సీ గెలుపు ఉద్యోగులు నిరుద్యోగులు పట్టభద్రుల గెలుపు

- ఓటమి భయంతోనే తప్పుడు ప్రచారాలు
- సొంత ప్రయోజనాలకై పాకులాడే వారికే కాళ్లు పట్టుకునే అవసరం
- ఆధారాలు ఉంటే నిరూపించాలని సవాల్
- ఎన్నికల ప్రచారంలో ఐద్వా కార్యదర్శి రమాదేవి



**తెనాలి, మేజర్ న్యూస్**

ఓటమి భయంతోనే పాలక పక్షం పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిపై అసత్య ప్రచారం, ఆరోపణలు చేస్తున్నారని దమ్ముంటే ఆధారాలతో నిరూపించాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి సవాల్ విసిరారు. ఈనెల 27న జరగనున్న కృష్ణ గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయ, ఉద్యోగ, నిరుద్యోగ, కార్మిక, ఎన్జీవో సంఘాలు బలపరిచిన పిడిఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం తెనాలిలో ఆమె విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఎమ్మెల్సీగా లక్ష్మణరావు విజయం నిరుద్యోగులు, ఉద్యోగులు, పట్టభద్రులు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బంది విజయంగా చెప్పారు. ఆయా వర్గాల సమస్యలపై శాసనమండలిలో లక్ష్మణరావు అలుపెరుగని పోరాటం చేశారన్నారు. శాసనమండలి రికార్డులను పరిశీలిస్తే లక్ష్మణరావు పోరాట పటిమ అర్థమవుతుందన్నారు. అలాంటి వ్యక్తిపై మరొకరి కాళ్లుపట్టుకున్నారంటూ అసత్య ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. పూర్తి స్థాయి ఆధారాలుంటే ఇప్పటికైనా నిరూపించాలని కోరారు. సొంత ప్రయోజనాల కోసం పాకులాడే వారికే మరొకరి కాళ్లు పట్టుకోవాల్సిన ఆవశ్యకత ఉంటుందన్నారు. ఇలాంటి అసత్య ప్రచారాలను ఆపకుంటే చట్టాన్ని ఆశ్రయిస్తామన్నారు. నామినేషన్ సమయంలో గెలుస్తామని దీమా వ్యక్తం చేసిన పాలకపక్షం అభ్యర్థి ఆ ధైర్యం కోల్పోవడంతోనే అసత్య ఆరోపణలు చేయుస్నారని పరోక్షంగా విమర్శించారు. కేవలం అసెంబ్లీ ఎన్నికలలో తెనాలి సీటు దక్కలేదన్న కారణంగా ఎమ్మెల్సీ స్థానంలో పోటీ చేసేందుకు ఆ పార్టీ అవకాశం కల్పించిందని, అలాంటి వ్యక్తులను గెలిపిస్తే సమస్యలపై పోరాడే సత్తా ఉండదని ఓటర్లు గమనించాలన్నారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలలో మంచి ప్రభుత్వం కోసం ప్రజలు ఓటు వేశారని, అయితే వారి ఆశలను ఆవిరి చేసే ప్రభుత్వముగా ప్రస్తుత ప్రభుత్వం ఉందన్నారు. అందుకు తాజా ఉదాహరణ గ్రూప్ 2 పరీక్షకు హాజరయ్యే 92 వేలమంది అభ్యర్థులు సాంకేతిక సమస్యలపై రోడ్డెక్కినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. విజ్ఞులైన పట్టభద్రులు వివేకంతో ఆలోచించి మొదటి ప్రాధాన్యత ఓటును లక్ష్మణరావుకు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములక శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ లక్ష్మణరావుకు ఏపీ రైతు సంఘం పూర్తి మద్దతు ప్రకటించిందన్నారు. దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ లో జరిగిన అగ్నిప్రమాదంలో రూ 100 కోట్ల విలువైన పసుపు నష్టంలో రైతాంగానికి లక్ష్మణరావు అండగా నిలిచారని, రైతుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో చొరవ చూపారన్నారు. గుంటూరు ఛానల్ పొడిగించి 60 గ్రామాలకు తాగు, సాగునీరు అందించే విషయంలో ఆయన చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పట్టభద్రుల సమస్యలే కాకుండా కార్మిక, రైతాంగ సమస్యలపై కూడా పోరాడే లక్ష్మణరావు గెలుపు కు ప్రతి ఒక్కరు సహకరించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు షేక్ హుస్సేన్ వలి, న్యాయవాది స్టాలిన్ పాల్గొన్నారు.

# రొంపిచర్ల వైసీపీ కన్వీనర్‌కు మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి పరామర్శ



**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:**

పల్నాడు జిల్లా రొంపిచర్ల మండల వైసీపీ కన్వీనర్, సంతగుడిపాడుకు చెందిన కురుగంటి శ్రీనివాస్ రెడ్డి తండ్రి ప్రధానోపాధ్యాయుడు పిచ్చిరెడ్డి ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం పిచ్చిరెడ్డి భౌతికకాయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కష్టకాలంలో ధైర్యాన్ని కోల్పోవద్దని ఓదార్చారు. ఆయన వెంట వైసీపీ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# పల్నాడు జిల్లా డైరీ ప్రజలకు ఉపయుక్తం

## : జేసీ సూరజ్ గనోరే ధనుంజయ్



**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:**

పల్నాడు జిల్లా డైరీ రూపకల్పన జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందని, అందులో ఎంతో విలువైన సమాచారం దాగి ఉందని జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే ధనంజయ్ పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం కలక్టరేట్ కార్యాలయంలో పల్నాడు జిల్లా డైరీని జేసీ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్, రెవెన్యూ శాఖలకు చెందిన అధికారుల పూర్తి వివరాలతో పాటు ప్రముఖమైన హాస్పిటల్స్ సమాచారం పొందుపరిచారు. పల్నాడు జిల్లా ఏర్పడిన దగ్గర నుండి ఏటా ప్రజలకు ఎంతో విలువైన సమాచారాన్ని డైరీ ద్వారా ప్రజల ముందుకు తీసుకువస్తున్న తెలుగు సేవా సమితి, సెయింట్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్, వంకాయలపాటి రవిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు జె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వనదుర్గా దేవి రూపములో శ్రీ భ్రమరాంబ అమ్మవారు

**పెదకాకాని మేజర్ న్యూస్ :-**



పెదకాకానిలోని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానము నందు శ్రీ మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవముల 2వ రోజు శ్రీభ్రమరాంబ అమ్మవారు శ్రీ వనదుర్గాదేవిగా భక్తులు దర్శించు కున్నారు. ఉ.గం. 5 లకు సుప్రభాతసేవ, మహా హారతులతో మొదలై శ్రీ స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, అమ్మవారికి కుంకుమ పూజలు సా.గం. 5 నుండి నిత్యాపాశన, గ్రామబలిహారణ, పంచహారతులు సా. 6లకు శ్రీ స్వామి వారిని నరనంది వాహన ముపై గ్రామోత్సవమును అత్యంత వేడుకగా నిర్వహించినారు. సాయంత్రం పెదకాకాని పుర వీధులలో నరనంది వాహనముపై గ్రామోత్సవము మేళతాళముల నడుమ అత్యంత వైభవోపేతముగా జరిగింది.

భక్తులు, పెదకాకాని గ్రామ ప్రజలు గ్రామోత్సవము నందు శ్రీ స్వామి, అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో దర్శించుకు న్నారు. సోమవారము సాంస్కృతిక కార్యక్రమములలో భాగముగా సా. గం. 5 లకు బి.రమాదేవి, వల్లభాపురం వారిచే భజన కాలక్షేపము, సా. గం.6 లకు వి. లక్ష్మి బృందం, ఖమ్మం వారిచే భక్తిరంజని, రా. గం.8 లకు శ్రీ ఉమామహేశ్వర కళాక్షేత్రము, విజయవాడ వారిచే కూచిపూడి నృత్యం, రా.8.30లకు కె.వెంకటేశ్వరరావు, పెదకాకాని వారిచే శ్రీ కృష్ణ రాయభారము నాటకము నుండి పొన్ను సీను, సా, గం.9.30లకు శ్రీ విజయదుర్గా నాట్య కళాసమితి, గుంటూరు వారిచే శ్రీరామాంజనేయ నుండి యుద్ధం సీను మొదలైన సాంస్కృతిక కార్యక్రమము భక్తులను రంజింపచేసినవి. మహాశివ రాత్రి పర్వదినము బుధవారము శ్రీభ్రమరాంబ అమ్మవారు శ్రీ స్వర్ణ కవచాలంకృత భ్రమరాంబ అలంకారములో భక్తులను అనుగ్రహిస్తారు. శివ రాత్రి పర్వదినమున రాత్రి 11 లకు లింగోద్భవ కాలమున స్వామి వారికి ఏకాదశ ద్రవ్యములతో రుద్రాభిషేకము జరుగునని 12లకు గజవాహనముపై ఎదుర్కోలోత్సవము తెల్లవారుజామున గం.2 లకు శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి దివ్య కళ్యాణము అత్యంత వైభోపేతముగా జరుగునని ఆలయ పునః నిర్మాణ దాతలు శ్రీ కొల్లిపర వంశీకులు వారిచే స్వామివారికి, అమ్మవారికి పట్టు వస్త్రములు ముత్యాల తలంబ్రాలు సమర్పించబడునని ప్రముఖ కళ్యాణ వ్యాఖ్యాత పుల్లాభట్ల వెంకటేశ్వర్లుచే కళ్యాణ వ్యాఖ్యానము చేయబడునని దేవస్థాన ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు.

# గ్రామాల్లో సీసీ రోడ్లు పరిశీలన

**నూజెండ్ల మేజర్ న్యూస్:-**

మండలంలోని పాత నాగిరెడ్డిపల్లె, కొత్త చెరుకుంపాలెం, పాత చెరుకుంపాలెం, ఐనవోలు గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా నిర్మించిన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్స్, ఇంకుడు గుంతలను సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆమెతోపాటు పంచాయతీ రాజ్ ఏఈ అల్లాబక్షు, ఏపీవో ఆంజనేయరాజు తదితరులు పాల్గొన్నారు.





# ఐదు రూపాయల నాణాలతో శివలింగం తయారీ

## - లంకెలకూరపాడు లోని శివాలయంలో అందజేత

**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :**



రూ. 5ల కాయిన్స్ 5000 వేల నాణేలతో ధనలింగాన్ని సత్తెనపల్లి పట్టణ వాసి ఏలూరి శివచారి అద్భుతంగా రూపొందించారు. గురవయ్య కుమారుడి ప్రతిభను పలువురు అభినందిస్తున్నారు. ఈ ధన శివలింగాన్ని మండల పరిధిలోని లంకెల కూరపాడు గ్రామంలోని శివాలయంలో సోమవారం అందించారు. గత కొన్ని సంవత్సరాలనుండి ఇలాగే ప్రతి శివరాత్రికి ప్రత్యేకమైన శివలింగాన్ని తయారుచేసి దేవాలయానికి అందజేస్తున్న శివాచారి దంపతులు.

# ఆలపాటి రాజేంద్రప్రసాద్ సేవలు చట్ట సభల్లో చాలా అవసరం

## మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్

**గుంటూరు మేజర్ న్యూస్:**

సీనియర్ రాజకీయ నాయకులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ సేవలు చట్ట సభల్లో ప్రస్తుతం చాలా అవసరమని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం రాజేంద్ర నగర్‌లో డొక్కా మాణిక్య వర ప్రసాద్ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌తో బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ సీనియర్ నాయకుడు, మృదు స్వభావి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, కార్మికులు, పట్టభద్రుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆలపాటి రాజకీయ సీనియారిటీ మండలిలో కలిసి వస్తుందని తెలిపారు. రాజా రైతు కుటుంబంలో జన్మించడం వలన పేదల బాగోగులు, నిరుద్యోగుల కష్టాలు, బాధలు బాగా తెలుసునని వాళ్ల కోసం మండలిలో తన గళాన్ని వినిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి కృష్ణా – గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉన్న ఉద్యోగ ఖాళీలన్నింటినీ తాను ప్రభుత్వంతో మాట్లాడి భర్తీ చేయిస్తానని హామీనిచ్చారు. తన ప్రత్యర్థి గత జగన్ ప్రభుత్వం రాజధాని తరలింపు విషయంలో నిరుద్యోగులు, యువకులు, రైతులు, మహిళలు, విద్యార్థుల పై లాఠీ చార్జీ చేస్తుంటే ఆయన ఎక్కడున్నాడని పరోక్షంగా కె.ఎస్.లక్ష్మణరావు పై ప్రశ్నలు సంధించారు. గత ప్రభుత్వంలో డీఎస్సీ కోసం నిరుద్యోగులంతా డిమాండ్ చేస్తుంటే తన ప్రత్యర్థి మండలిలో ఏనాడైనా ప్రస్తావించాడా అని నిలదీశారు. ప్రభుత్వ ఉద్యోగులను మద్యం షాపుల వద్ద టాయిలెట్ల వద్ద ప్రభుత్వం నియమిస్తే తన ప్రత్యర్థి ఏనాడైనా ఈ సమస్యల పట్ల మండలిలో మాట్లాడారా అని విరుచుకుపడ్డారు. చంద్రబాబు ప్రభుత్వం లో ఉద్యోగులకు



43% ఫిట్మెంట్ ఇస్తే గత జగన్ ప్రభుత్వంలో కేవలం ఏడు శాతం మాత్రమే ఇచ్చినప్పుడు తన ప్రత్యర్థి దాని గురించి ఏనాడైనా ప్రశ్నించాడని విరుచుకుపడ్డాడు. ప్రభుత్వాలు వస్తూ పోతుంటాయని కానీ ప్రజాస్వామ్యం అనేది ముఖ్యమని గత ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం అనేది లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డొక్కా మిత్ర మండలి ఆధ్వర్యంలో పట్టభద్రుల అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఆది జాంబవ మహర్షి చిత్ర పటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాసరావు, జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ కోవెలమూడి నాని, తులసి సీడ్స్ చైర్మన్ రామచంద్ర ప్రభు, మాదిగ జన సేనా సమితి నాయకులు చావలి బాలస్వామి, కాకుమాను పున్నారావు, కాపు నాయకులు మాదా రాధా, పాలకయాల వెంకట్,ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మేడిది బాబురావు, బిజెపి నాయకులు కొండమూడి భగవాన్ దాస్, ఏసుదాసు, అత్తోట జోసఫ్, కట్ట పోగు ఉదయ్ భాస్కర్, దాసరి జాన్ బాబు, పినపాటి మోహన్ రావు, ఈరి రాజశేఖర్, జయసుధ, తాడికొండ నరసింహ రావు, జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ నాయకులు వీరమనేంద్ర, అంగిరేకుల వరప్రసాద్ యాదవ్, బత్తుల కోటేశ్వరావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, డొక్కా మిత్ర మండలి నాయకులు సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మిర్చి రైతుల్ని ఆదుకున్న చంద్రబాబు చొరవ, కేంద్రం సాయం :చీఫ్ విప్ జీవీ

**వినుకొండ, మేజర్ న్యూస్:**



రాష్ట్రంలో మిర్చి రైతులను ఆదుకునేలా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలపై హర్షం వ్యక్తం చేశారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవకు స్పందించి మార్కెట్ ఇంటర్‌వెన్షన్ పథకం కింద ఆదుకోవాలన్న కేంద్రం నిర్ణయం లక్షలాది మంది రైతులకు మేలు చేయనుందన్నారు. క్వింటా మిర్చికి కనీసం రూ.11,781 ధర ఇవ్వాలని కేంద్రం ఉత్తర్వులు కొండంత అండ కానున్నాయని, మిర్చి ఉత్పత్తి వ్యయం – మార్కెట్ ధరల మధ్య అంతరం తొలగించడానికి దీని ద్వారా అవకాశం లభిస్తుందన్నారు. ఈ సీజన్ ప్రారంభం నుంచి ధరల తగ్గుదలపై పది రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తూ, పరిష్కారాలపై ప్రయత్నం చేస్తోందని, వ్యాపారులతోనూ ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించిన అంశాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు జీవీ. చంద్రబాబు నేరుగా రంగంలోకి దిగి కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి, ప్రధాని దృష్టికి విషయాన్ని తీసుకుని వెళ్లడం ద్వారానే వేగవంతమైన పరిష్కారం లభించిందని తెలిపారు. కేవలం రాజకీయం కోసం దొంగదీక్షలు చేసే వారికి ఇవేవీ అర్థం కావంటూ వైకాపా ఎమ్మెల్యే జగన్‌కూ ఈ సందర్భంగా చురకలు వేశారు. గడిచిన 5ఏళ్లలో ఎన్నోసార్లు మిర్చిరైతులకు గడ్డు పరిస్థితులు ఎదురైనప్పుడు జగన్ ఇలా ఎందుకు చేయలేకపోయారో చెప్పాలని నిలదీశారు.

# ఆయుష్మాన్ ఫిజియో కేర్ ఉచిత మెగా ఫిజియోథెరపీ క్యాంపు

**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ :**

ఆయుష్మాన్ ఫిజియో కేర్ ఉచిత మెగా ఫిజియోథెరపీ క్యాంపు అవగాహన సదస్సు మంగళ దాస్ నగర్ ఒకటో లైన్ లోని పాల్ జి సుమంత్ అకాడమీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు సోమవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి ఏడు గంటల వరకు జరిగింది . ఆయుష్మాన్ అడ్వాన్స్ ఫిజియోథెరపీ అండ్ రిహాబిలిటేషన్ ఇనిస్టూట్ అధినేత డాక్టర్ ఇర్ఫాన్ షరీఫ్ నేతృత్వంలో జరిగిన ఈ క్యాంపులో దాదాపు 50 నుంచి 60 మంది రోగులు వివిధ పరీక్షలను చేయించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇర్ఫాన్ మాట్లాడుతూ చాలామంది మోకాలు, నొప్పులు, భుజాల నొప్పులు, బ్యాక్ పెయిన్ ,పక్ష వాతం, తదితర సమస్యలతో బాధపడుతూ ఉంటారని, వీరిలో చాలామంది మెడికల్ వరకే వైద్యం చేయించుకుంటూ ఉంటారని పేర్కొన్నారు.అయితే మెడికల్ తో పాటు ఫిజియోథెరపీ కూడా చాలా అవసరం అని ఆయన పేర్కొన్నారు.



ఈ క్యాంపు ద్వారా ఫిజియోథెరపీ పట్ల అవగాహన కల్పించడమే కాకుండా ఏమేమి చేయకూడదు, ఏమేమి చెయ్యాలో అనే ఇత్యాది అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు . గుంటూరు నగరంలోనీ కొత్తపేట, అమరావతి రోడ్ ల లో అడ్వాన్స్ రిహాబిలిటేషన్ ఇన్స్టిట్యూట్ ఉందని ఇప్పటికే అత్యుత్తమ వైద్య సేవలను అందిస్తున్నామని ఇర్ఫాన్ వెల్లడించారు. ఈ సందర్భంగా పాల్ జె సుమంత్ అకాడమీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ ఎన్ వి ఐ ప్రకాష్, ప్రిన్సిపల్ ప్రిసిల్లా ప్రకాష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా బాసర విద్యాసంస్థల వార్షికోత్సవ వేడుకలు

**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ :**

బాసర విద్యాసంస్థల 18వ వార్షికోత్సవ వేడుకలు నల్లపాడు లోని బాసర స్కూల్ క్రీడా మైదానంలో అత్యంత వైభవంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ భూర్ల రామాంజనేయులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ లు హాజరయ్యారు. గౌరవ అతిథులుగా గింజుపల్లి వెంకటేశ్వరరావు, కల్లూరు శ్రీనివాసరావు, స్థానిక కార్పొరేటర్ చల్లా రాజ్యలక్ష్మి కుమారుడు భార్గవ బాబు, స్కూల్ చైర్మన్ సాధినేని మురళి మోహన్ రావు మిత్రుడు రఘుబాబు తది తరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు భూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధిలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు కీలకమని అన్నారు. విద్యాభ్యాస కాలంలో విద్యార్థులు ఉజ్వల విద్యా భవిష్యత్తు కలగాలంటే తల్లిదండ్రులు తప్పకుండా శ్రద్ధ వహిం చాల్సిందేనని పేర్కొన్నారు. మన్నవ మోహన్ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి, నైతిక విలువల పెంపుదలకు బాసర విద్యాసంస్థల చైర్మన్ సాదినేని మురళీమోహన్‌రావు ,డైరెక్టర్ సాదినేని రాధా లు చేస్తున్న కృషి ఎనలేనిది అన్నారు. బాసర విద్యాసంస్థల చైర్మన్ సాధినేని మురళీమోహన్‌రావు మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేసేలా, ఇంటి స్థలాలు కూడా మంజూరు చేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి ప్రజాప్రతినిధులు తీసుకువెళ్లి తగిన



న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. చైర్మన్ చేసిన విజ్ఞప్తిని శాసన సభ్యులు రామాంజనేయులు స్పందించి తప్పకుండా విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ దృష్టికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి సమస్యలు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ముఖ్య అతిథులు గౌరవ అతిథుల ప్రశంసలు పొందాయి. రామాంజ నేయులు, మోహన్ కృష్ణలు చేసిన సామాజిక సాంఘిక సేవల క్లుప్త వీడియో ప్రదర్శన విద్యార్థుల తల్లిదండ్రులను ఆలోచింప చేశాయి. అనంతరం వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన బాలబాలికలకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతి ప్రధానంగా వించారు .2007జూన్లో ప్రారంభమైన బాసర విద్యాసంస్థలు ఈ 18 సంవత్సరాల కాలంలో 250 మంది విద్యార్థుల నుంచి రెండువేల విద్యార్థుల సంఖ్య కు చేరుకోవటం వెనక మురళీమోహన్ రాదాల కృషి ఎంతో ఉందని ముఖ్య అతిథులు ప్రసంశించారు. కార్యక్రమం ఆశాంతం విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య ఉత్సాహంగా సాగింది.

# అక్రమ మట్టి రవాణా లారీని సీజ్ చేసిన మైనింగ్ అధికారులు

**బొల్లాపల్లి మేజర్ న్యూస్**

బొల్లాపల్లి మండలంలోని రెమిడిచర్ల గ్రామంలో ఆదివారం అక్రమంగా మట్టిని లోడ్ చేసుకుని వెళ్తున్న లారీని ఆ గ్రామంలోని ప్రజలు కొందరు మైనింగ్ అధికారులకు సమాచారం తెలపటంతో. Ap 39w 9369 నంబర్ గల లారీని సీజ్ చేసి కేసు నమోదు చేసారు ఈ విషయంపై గ్రామ ప్రజలు మాట్లాడుతూ గతంలో ఇలాంటి జరిగి నప్పటికీ ఇలాంటి వాటిని చాలా వరకు గత ప్రభుత్వం అరికట్టలేక పోయిన ప్పటికీ ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కొంచెం కళ్ళు తెరిచి ఇలాంటి వాటి పైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు



# సెంట్రల్ ఎక్సైజ్‌కు గొప్ప పరిపాలన ప్రాముఖ్యత

## - సెంట్రల్ ట్యాక్స్, కస్టమ్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి




**గుంటూరు,రూరల్ మేజర్ న్యూస్ :**

80 ఏళ్ల క్రితమే అమలులోకి వచ్చిన సెంట్రల్ ఎక్సైజ్ చట్టానికి అపారమైన చారిత్రక మరియు గొప్ప పరిపాలన ప్రాముఖ్యత ఉందని సెంట్రల్ ట్యాక్స్, కస్టమ్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి అన్నారు. లక్ష్మీపేటలోని జి. ఎస్.టి అమరావతి డివిజన్ కార్యాలయంలో సోమవారం ' సెంట్రల్ ఎక్సైజ్ దినోత్సవం ' జరిగింది. కార్యక్రమంలో కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ..1944, ఫిబ్రవరి 24 న సెంట్రల్ ఎక్సైజ్ మరియు సాల్ట్ చట్టం ఆమోదించబడి, అదే రోజు నుండి అమలులోకి వచ్చిందని తెలిపారు. పదకొండు చట్టాల కలయికగా పిలవబడిన సెంట్రల్ ఎక్సైజ్ చట్టం 1966 లో ' సెంట్రల్ ఎక్సైజ్ యాక్ట్ 1944 ' గా పేరు మార్చుకుందన్నారు. దేశంలోని వస్తువుల ఉత్పత్తి మరియు వినియోగాన్ని నియంత్రించడంలో సెంట్రల్ ఎక్సైజ్ శాఖ కీలకపాత్ర పోషించిందన్నారు. పన్నులు చెల్లించడం, చట్టాలను పాటించడం, వాటి విలువల గురించి అవగాహన కల్పించడమే సెంట్రల్ ఎక్సైజ్ దినోత్సవ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ దినోత్సవం భారతదేశం సాధించిన ఆర్థిక మైలు రాళ్ళను, ఆర్థికాభివృద్ధి లో ఎక్సైజ్ సుంకాల పాత్రను గుర్తుచేస్తుందన్నారు. దేశపురోభివృద్ధికి ఎక్సైజ్ శాఖ చేసిన కృషి మరువలేనిదన్నారు. కేంద్ర బడ్జెట్ లో ఎక్సైజ్ ఆదాయానికి ఎంతో ప్రాముఖ్యత వుందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో అన్నీ జిల్లాలను కలుపుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో తొలిసారిగా 1971 లో సెంట్రల్ ఎక్సైజ్ కమిషనరేట్ ను గుంటూరులో ఏర్పాటు చేసిందన్నారు. అప్పట్లో పొగాకు పంట గుంటూరు జిల్లాలో ఎక్కువగా పండటం, పొగాకు పై ఎక్సైజ్ డ్యూటీ వున్నందున గుంటూరుకు ప్రాముఖ్యత పెరిగి, గుంటూరు కేంద్రంగా సెంట్రల్ ఎక్సైజ్ హెడ్ క్వార్టర్స్ కార్యాలయం వెలిసిందన్నారు.2024-25 ఆర్థిక సంవత్సరంలో జనవరి నెల వరకు గుంటూరు సి.జి. ఎస్.టి (ఐదు జిల్లాల పరిధి) కమిషనరేట్ 100 కోట్ల లక్ష్యం లో 110.49 కోట్లను సాధించిందని కమిషనర్ వెల్లడించారు. గత ఆర్థిక ఏడాదితో పోలిస్తే, సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ వసూళ్లలో 30 శాతం పెరుగుదల నమోదైందన్నారు. మిగిలిన రెండు నెలల కాలంలో 35 కోట్లు ఉత్పత్తి సుంకాలను వసూలు చేసే అవకాశం వుందని వివరించారు.అనంతరం కమిషనర్ ' సెంట్రల్ ఎక్సైజ్ డే ' కేక్ కట్ చేసి, ఉద్యోగులకు తినిపించారు. ఈ సందర్భంగా బెంగుళూరులో ఈ నెల 21 నుంచి 23 వరకు జరిగిన 54 వ ఆల్ ఇండియా సెంట్రల్ రెవెన్యూ క్రీడా పోటీలలో రజిత పతకాలు సాధించిన పి.వెంకటాచలం, పి.వెంకటేశ్వర్లు ను కమిషనర్ నరసింహారెడ్డి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. వెంకటేశ్వర్లు వంద మీటర్ల పరుగు పందెంలో రజిత పతకం సాధించగా, వెంకటాచలం 40 ప్లస్ సింగిల్స్, డబుల్స్ లో రెండు రజిత పతకాలు సాధించి శాఖకు గర్వకారణంగా నిలిచారని కమిషనర్ పేర్కొన్నారు. వారు వృత్తి పరమైన బాధ్యతల్లోనే కాకుండా క్రీడల్లోను ప్రతిభ చూపించారని కొనియాడారు.కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్లు బి.ఆనందకుమార్, ఎం.నాగరాజు, బి.రవికుమార్ సూపరింటెండెంట్లు గాదె శ్రీనివాసరెడ్డి, ఎం.గిరిబాబు, పి.నాగేశ్వరరావు, సిహెచ్.ఈశ్వర్, కాకర్ల తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన యువకుడు



**వినుకొండ మేజర్ న్యూస్**

వైసీపీకి చెందిన అత్తర్ నాగర్ వలి అనే వ్యక్తి పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన ఘటన మన వినుకొండ పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే స్థానిక పట్టణంలో హనుమాన్ నగర్ కు చెందిన షేక్ మస్తానీ అనే మహిళ ఎలుకల పేస్టు సేవించి హాస్పిటల్ పాలైంది. స్థానిక ఎన్టీఆర్ కాలనీలో నివసిస్తున్న మస్తాన్‌బి అనే మహిళను నమ్మించి మోసం చేసి రెండో పెళ్లికి సిద్ధమయ్యాడు అన్న విషయాన్ని తెలుసుకున్న మహిళ వెంటనే పురుగుల మందు సేవించి హాస్పిటల్ పాలయ్యింది. దీనిపైన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గజ వాహనంపై మల్లేశ్వరుడు



**మంగళగిరి మేజర్ న్యూస్:**

మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజైనా సోమవారం స్వామివారు గజ వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పూజారి మహేష్ కుమార్ శర్మ, పురోహితులు శ్యామ సుందరశాస్త్రి పూజలు నిర్వహించారు. ఉత్సవానికి పట్టణ శ్రీ పద్మశాలీయ బహూత్తమ సంఘం కైంకర్యపరులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చింత క్రింది కనకయ్య, దామర్ల కుబేరస్వామి, శివాలయం, సీతారామ కోవెల మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్లు బోగి కోటేశ్వరరావు, మునగపాటి వెంకటేశ్వరరావు, వాకా మంగారావు తదితరులు పాల్గొన్నారు. దేవస్థానం ఈవో జేవీ నారాయణ పర్యవేక్షించారు.



## టి.ఎన్.టి.యు.సి.ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబానికి మంచం, లాకర్ బహుకరణ

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:**

పట్టణంలోని టి.ఎన్.టి.యు.సి కమిటీ వారిచే రసూల్ పేటకు చెందిన పేద మైనార్టీ యువతి వివాహానికి రూ.25 వేల రూపాయల విలువ చేసే డబుల్ కాట్ మంచం, పరుపు, సేఫ్ వాకర్ బీరువా యువతి అమ్మ సమీరా కుటుంబానికి అందించడం జరిగింది. రసూల్ పేటకు చెందిన పేద మైనార్టీ యువతి వివాహం సందర్భంగా పట్టణ టి.ఎన్.టి.యు.సి అధ్యక్షులు యరగాని లద్దు (వెంకట్) ముఖ్య అతిథి జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ చేతుల మీదుగా 25 వేల రూపాయలు విలువ చేసే డబల్ కాట్ మంచం, పరుపు, బీరువా లను వధువు తల్లి గారైన షేక్ సమీరాకు అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు పట్టణ టి.యన్.టి.యు.సి అధ్యక్షులు యరగాని లద్దు (వెంకట్), ఉపాధ్యక్షులు జనతా గ్యారేజ్ సైదా, బాలయ్య, యరగాని హనుమంతరావు, సతీష్ , ఆటో సైదా, మల్లా వెంకట్, నాగేశ్వరరావు, ఈశా, నాగరాజు, బుజ్జి, ఖజానా నాయబ్, అల్లా బక్షు, రేహన్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి హుండీ ఆదాయం లెక్కింపు



**దుర్గి,మేజర్ న్యూస్**

దుర్గి మండల పరిధి లోని అడిగొప్పల గ్రామంలో వేంచేసి యున్న శ్రీ నిదానం పాటి శ్రీ లక్ష్మీ అమ్మవారి హుండీ కానుకలను దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన లెక్కింపు సరిపో యారు. ఈ సందర్భంగా రూ. 15,52,027/- ఆదాయము వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి, అసిస్టెంట్ కమిషనర్ P.సైదమ్మబాయి తెలిపారు. 45 రోజుల పాటు భక్తులు అమ్మ వారిని దర్శించుకుని కానుకలు, మొక్కుబడులు హుండీల్లో సమర్పించుకున్నారు. సోమవారం ఆలయ ముఖ మండపంలో పర్యవేక్షణాధికారిగా పేటస్సెగండ్ల గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వ హణాధికారి సి హెచ్ శివ నాగిరెడ్డి ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు చేపట్టారు. ఈ లెక్కింపులో కార్యక్రమంలో బ్యాంకు మరియు ఆలయ సిబ్బందిలు, భక్తులుపాల్గొన్నారు.

## ఆలపాటి గెలుపు అభివృద్ధికి మలుపు :కార్పొరేటర్ పోతురాజు సమత

**గుంటూరు మేజర్ న్యూస్:**



గుంటూరులో ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఎలక్షన్స్ సందర్భంగా ఐదవ వార్డు ఆరో వార్డులో కార్పొరేటర్ పోతురాజు సమత ఆరవ క్లస్టర్ పోతురాజు చంద్రశేఖర్ విస్తృత స్థాయిలో డోర్ టు డోర్ ఓటర్లను కలిసి వారికి ఆలపాటి రాజా గురించి వివరిస్తూ వారికి ఒకటో నెంబర్ ఓటు వేయాలని చెప్పి పాంప్లెట్లు, ఓటర్ స్లిప్పులు వారికి అందిస్తూ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన ఆళ్ల నాని, యూనిట్ ఇంచార్జ్ స్వర్ణ మస్తాన్ రెడ్డి ఖాదర్ బి,వెంకటేష్ ,నన్నే బిఎల్ఏ లు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సమస్యల పరిష్కరించే సత్తా ఆలపాటికే ఉంది



## న్యాయవాదులను ఓట్ల అభ్యర్థించిన మన్నవ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఉమ్మడి కృష్ణ-గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంటూరు జిల్లా కోర్ట్ లో అడ్వకెట్స్ ని కలిసి ఫిబ్రవరి 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు 1వ అంకె వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ సోమవారం కోరారు. ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో అమాయకులపై పెట్టిన అక్రమ కేసులు నుంచి ఎంతోమంది అమాయకులని కాపాడిన లాయర్లకు కృతజ్ఞేతలు తెలిపారు. ప్రజా సమస్యలపై శాసనమండలిలో తన గళాన్ని... బలంగా వినిపించే నాయకుడు ఆలపాటి రాజేం ద్రప్రసాద్ అని అన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందా లంటే కూటమి ప్రభత్వానికి మద్దతు తెలపాలని మన్నవ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ గారు, టీడీపీ జోన్ 5 ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర , గుంటూరు లీగల్ సెల్ అధ్యక్షులు చుక్కపల్లి రమేష్ , ప్రముఖ న్యాయవాదులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరిలోనూ పోటీ తత్వం పెరగాలి

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కలెక్టర్ అరుణ్ బాబు, చెవుల కృష్ణాంజనేయులు





**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** భారత వనిత వారపత్రిక – టివి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నరసరావుపేటలోని కాసు బ్రహ్మానంద రెడ్డి కళాశాల ఏసియా గ్రౌండ్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు హాజరయ్యారు. ఈ పోటీలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపోటములను అందరు సమానంగా తీసుకోవాలని అన్నారు. భారతవనిత టీవీ ఆధ్వర్యంలో నరసరావుపేటలో రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొని ప్రతి జట్టు కూడా విజయం కోసం చివరి వరకు పోరాడాలని కోరారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించారు. మరో అతిధి అమూల్య నర్సింగ్ హొమ్ అధినేత ప్రముఖ ఎముకలు కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ చదలవాడ ఆదిత్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా వ్యాయామాన్ని జీవితంలో ఒక భాగంగా పరిగణించాలన్నారు. ప్రస్తుత సమాజంలో వ్యాయామం లేకపోవడంతో ఊబకాయం వివిధ రకాల సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మరో అతిధి ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ నాగోతు ప్రకాష్ రావు గారు మాట్లాడుతూ ప్రస్తుతం క్రికెట్కు ఎంతో ఆదరణ ఉందన్నారు. మరో అతిధి ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖ రాజకీయ విశ్లేషకులు మాట్లాడుతూ సుమారుగా పదేళ్లుగా భారతవనిత వారపత్రిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఎంతో హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓబులం ప్రసాదు మాట్లాడుతూ జర్నలిస్టులకు మానసిక ఉల్లాసం కోసం ప్రతి సంవత్సరం ఎలాంటి క్రీడలు ఏర్పాటు చేసుకోవడం అనుమతిగా వస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి నాగలింగ స్వామి మాట్లాడుతూ అంత ఒత్తిడితో గురవుతున్న జర్నలిస్టులకు ఆటవిడుపులో భాగంగా రాష్ట్ర యూనియన్ తరపున కూడా ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడానికి ఎంత ఉదహారింపుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిటర్ వనిత శ్రీనివాస్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఐ మురళి, మైనర్ ఇరిగేషన్ జిల్లా అధికారి ఆంజనేయులు, మల్లి, మురళి, గంగాధర్, రాజేష్, నాగరాజు, రామ్మూర్తి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు అన్యాయం జరుగుతోంది

## కృష్ణా- గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రొఫెసర్ ధారా విక్రమ్

**గుంటూరు మేజర్ న్యూస్ :** రోస్టర్ పద్ధతి డీఎస్సీలో సరైన విధానం కాదని, ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని, ప్రోత్సహించటం సరైన విధానం కాదని కృష్ణా- గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రొఫెసర్ ధారా విక్రమ్ అన్నారు. సోమవారం తన స్వగృహంలో ఆయన మాట్లాడుతూ శాసనమండలికి ఉపాధ్యాయులు మాత్రమే వెళ్లే అర్హత ఉందని, దీనికి రాజకీయాలు రంగు కులవటం రాజకీయ నాయకులకు పరిపాటి అయిందని ఆయన ధ్వజమెత్తారు. గతంలో శాసన మండల సభ్యుడుగా పనిచేసిన లక్ష్మణరావు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని కలవడం ఎమ్మెల్సీ శాసనమండలికి విరుద్ధమన్నారు. మాజీ మంత్రి ఆలపాటి రాజా ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో కావాలనుకోవడం ఎంతవరకు సమంజసమని ఎమ్మెల్సీ ఓటు వేసే ప్రతి ఒక్కరు ఆలోచించుకోవాలని అన్నారు. ఇలాంటివారు శాసనమండలికి ఎంపిక అయితే ఎస్సీ, ఎస్ టి, బీసీ, మైనార్టీలు ఎప్పుడు శాసనమండలికి వెళ్తారని ఇలాంటి రాజకీయ రంగు శాసనమండలికి పులమటం సైరెన పద్ధతి కాదన్నారు. ఉపాధ్యాయులు, డాక్టర్స్, విద్యావేత్తలు ప్రతి ఒక్కరూ ఈ విధానాన్ని ఆలోచించి మీ అమూల్యమైన ఎనర్జీ ఓటును ఇండిపెండెంట్ గా పోటీ చేసిన నాకు ఓటు వేసి శాసన మండల కి పంపిస్తే నా గొంతు వినిపించి బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అండగా ఉంటానని తెలిపారు.




విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది. అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులను నియమించుకోవడలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు ( చిన కొండయ్య )
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. నరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు ( చిన కొండయ్య ) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987
వి.వెంకటరెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
జి.హిరన్మాయి(కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి – దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453
పి.లూథర్ – నరసరావుపేట రిపోర్టర్ సెల్ : 7799382078
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987
బి.గురవయ్య – వినుకొండ క్రైం రిపోర్టర్ సెల్ : 9908340426
వి.లక్ష్మీనారాయణ – రెంటచింతల రిపోర్టర్ సెల్ : 8500079075
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723
పి.మణికంఠ – మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్ – మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు – యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441
రమేష్ – క్రోసూరు రిపోర్టర్ సెల్ : 9493148828
ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239
నాగరాజు – మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600

"నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.